క్లుప్తంగా

అసాంఘిక శక్తులకు సహకరించొద్దు



వాజేడు: అసాంఘిక శక్తులకు సహకరించొద్దని పేరూరు ఎస్సై రమేష్ తెలిపారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై మాట్లాడుతూ అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దన్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అభినందన



చిట్యాల: మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మన్నెం భూలక్ష్మీ–వాసు దంపతుల కుమారుడు మన్నెం అజయ్‌కుమార్ రెండు రోజుల క్రితం వెల్లడించిన యుపీపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 44వ ర్యాంక్ సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికైయ్యాడు. దీంతో శుక్రవారం కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాజ్‌మహ్మద్ హనుమకొండలో పూర్వ విద్యార్థి అయిన అజయ్‌కుమార్‌ను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఆయన వెంట పాఠశాల డైరెక్టర్ హఫీజ్ ఉన్నాడు.

బీఎస్పీతోనే న్యాయం



కాటారం: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ)తోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి ఇరికిళ్ల రాజనర్సయ్య అన్నారు. కాటారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజనర్సయ్య మాట్లాడారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జ్ పేగే నరేశ్, అరికిల్ల మల్లేశ్, జనగామ రవికుమార్, బొంద్యాలు, రాజు, మహేశ్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

కాటారం(మహదేవపూర్): మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వివాహిత అదృశ్యంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వివాహిత గురువారం ఇంటి నుంచి వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదు. బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో వివాహిత భర్త గోపాల్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నీటి తొట్టె ఏర్పాటు

కాళేశ్వరం: ఎండలు మండిపోతుండడంతో పశువుల దాహం తీర్చేందుకు యువకులు నీళ్ల తొట్టె ఏర్పాటు చేశారు. శుక్రవారం మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో యువకులు కొట్టె రవీందర్, నిట్టూరి రాకేశ్ తొట్లెలో నీళ్లు పట్టి పశువుల దాహం తీరుస్తున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదల సంక్షేమం



ఏటూరునాగారం: ర్యాలీలో పాల్గొన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారావు



వెంకటాపురం(ఎం): ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఏటూరునాగారం: బీఆర్‌ఎస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఓడవాడ నుంచి ఐటీడీఏ వరకు కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరవేసిందన్నారు. రైతు బంధును క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కేసీఆర్ ప్రభుత్వం జమ చేయగా ఈ ప్రభుత్వం మాత్రం మీనమేషాలు లెక్కపెడుతూ కేసీఆర్ డిమాండ్ చేయడంతో రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేసి వేసి ఆమెను పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవింద్‌నాయక్, ప్రదీప్‌రావు, రాంబాబు, కాళ్ల రామకృష్ణ, ఖాజాపాషా, ఎజాజ్, రాం నర్సయ్య, రఘు, తాటి కృష్ణ, వలిబాబు, ఈసం రామ్మూర్తి, దొడ్డ కృష్ణ, ఆయా మండలాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మహబూబాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని నల్లగుంట బీఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పోరిక హర్జినాయక్, జనగాం రవీందర్, దాసరి రమేష్, పేర్ల రవి, కామ సదానందం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఎస్ఎస్ తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్, తాడ్వాయికి చెందిన మండల ఉపాధ్యక్షుడు చల్లూరి లక్ష్మయ్య, వార్డు మెంబర్ ఎర్రబోయిన రాజ్యలక్ష్మి–పోశాలు, నాయకులు ఊకే రామయ్య, మద్దంగుల విజయ్, గంగరాజుతో పాటు మరోకొంత మంది బీఆర్‌ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, డైరెక్టర్ రంగరబోయిన జగదీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, నాయకులు బండారి చంద్రయ్య, సాయిరెడ్డి, రాజయ్య, జనార్ధన్, అలేటి జయపాల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట: మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కోమరం ఈశ్వరమ్మ సున్నం ఆనందం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆమెతో పాటు మరో 100 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూజారి సురేందర్, బొచ్చు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రమేష్, శివాజీ, రామారావు, జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బ్రాహ్మణపల్లిలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నం ఆనందం, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ కోరెం అబ్బయ్య, బొచ్చు వెంటకేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోరం ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు యానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను వినియోగించుకోవాలి



పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి శ్రీకాంత్



ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

వెంకటాపురం(ఎం): గొత్తికోయలు నాటు వైద్యాన్ని వీడనాడి ప్రభుత్వం అందించే మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలని వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రానికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న తొర్రి చింతలపాడు, రోలుబండ గొత్తికోయగూడెంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గొత్తికోయ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇంటింటా సర్వే నిర్వహించి 62 మందిని పరీక్షించి రక్తన మూనాలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి పుష్పకుమారి, ఎల్‌టీ ఎనబోతుల కృష్ణ, ఎఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశ వర్కర్లు సరోజన, సౌజన్య, కవిత, సంపూర్ణ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీని గెలిపించుకోవాలి



ఏటూరునాగారం: మాట్లాడుతున్న ఎండీ గఫూర్



ములుగు రూరల్: బుక్ లెట్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: దేశాన్ని అభివృద్ధి చేసే పార్టీని ఎన్నుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ నాయకులు ఎన్నికల ప్రణాళిక బుక్లెట్‌ను విడుదల చేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. సీపీఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు దావూద్, దుగ్గి చిరంజీవి, తోలెం కృష్ణయ్య, చిటమట రమేష్ , బాలోజు రమేష్. బోట కృష్ణ. నాయిని కిష్టయ్య పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి

ములుగు రూరల్: గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీని ఈ సారి చిత్తుగా ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా పిలుపునిచ్చారు. ములుగు జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంపదను మొత్తం ప్రైవేటుపరం చేయడంతో దేశంలో నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, కార్మికుల కష్టాలు చెప్పలేని రీతిలో పెరిగిపోయాయని అన్నారు. కష్టాలన్నీ తీరాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు తమ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు రూప్‌సింగ్, గుంజా రమేష్, కొడపాక చంటి, తోకల రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ చేసిన అభివృద్ధి శూన్యం



మంగపేట: ప్రచారంలో పాల్గొన్న జగన్నాయక్

ములుగు రూరల్: పది సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ తెలిపారు. ములుగు మండలంలోని అబ్బాపురంలో ఉపాధిహామీ కూలీలను కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ ప్రధాని అవడమే లక్ష్యంగా ప్రతికార్యకర్త పనిచేయాలని అన్నారు. ఉపాధిహామీ పథకం సోనియాగాంధీ చలువతోనే అమలయ్యిందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నల్లెల ఆనందం, కైరి మొగిలి, తప్పెట్ల మొగిలి, తప్పెట్ల కిషన్, ఐలయ్య, సాంబయ్య, కొమురయ్య, రాజేందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ గెలుపు కోసం కృషి..

ఏటూరునాగారం: మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం దివ్యాంగులం కృషి చేస్తామని దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు పూజారి మాణిక్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం అధ్యక్షురాలు నరేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అర్హులైన దివ్యాంగులకు 35 కిలోల బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్పన, శ్రీలత, సంతోష్, గీత, భాస్కర్, రాజు, యూత్, నవీన్, శ్రీను, లక్కి పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తమల్లూరు, బోరునర్సాపురం గ్రామాల్లో మహిళలతో ర్యాలీ నిర్వహించి బలరాంనాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాని పిలుపునిచ్చారు. అలాగే రాజుపేట, బోరునర్సాపురంలో మాజీ జెడ్పీటీసీ శిద్దంశెట్టి వైకుంఠం, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు చింత పరమాత్మ తదితర నాయకులు పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ పాతఊర్ద అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు నేలపట్ల రాంచంద్రారెడ్డి, తూడి భగవనారెడ్డి, ఆకా రాదాకృష్ణ, కోడెల నరేష్, కారుపోతుల నర్సయ్యగౌడ్, పగిడిపల్లి వెంటకేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, గాదె శ్రావణ్‌కుమార్, గంగినేని శేషగిరి, పత్తిపాటి సుబ్రమణ్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజల్లో మంచి ఆదరణ

వాజేడు: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం అందరం కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లె డెనార్జున్ రావు, సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన జెడ్పీటీసీ, ఎంపీపీ పుష్పలత, శారదలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరం కష్టపడి పని చేస్తే మండలంలో భారీ స్థాయిలో ఆధిక్యత వస్తుందన్నారు. ఈ సమావేశంలో విక్రాంత్, రాంబాబు, జగన్నాథ రాజు, దుర్గారావు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, సంజీవ, శ్రీను, కాజావలి ఉన్నారు.



ఏటూరునాగారం: మాట్లాడుతున్న మాణిక్యం



ములుగు రూరల్: ప్రచారం చేస్తున్న రాజేందర్‌గౌడ్



వాజేడు: సమావేశంలో పాల్గొన్న నాయకులు

‘పుట్ట మధు వ్యాఖ్యలు సరికావు’



మాట్లాడుతున్న నాయకులు

కాళేశ్వరం: సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ప్రభుత్వంపై మంథని నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు సరికావని, పద్ధతులు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాపు అన్నారు. కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం కార్నర్ మీటింగ్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారంటీలు విఫలం అయ్యాయని అనడం హాస్యస్పందం అన్నారు. నాలుగు గ్యారంటీలు అమలు జరిగాయని, రుణమాఫీ ఆగస్టు 15లోపు అమలు చేస్తారని అన్నారు. బీఆర్‌ఎస్ ఉనికి కోల్పోతుండడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మాజీ ఎంపీపీ సత్తమ్మ, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు సత్యనారాయణ, లక్ష్మీ, శకీల్, పవన్‌శర్మ, హైదర్, నగేష్, ఎం.సారయ్య, ఏ.సారయ్య, మనోహర్, వెంకట్‌స్వామి, రాజబాపు, శేఖర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



విక్టరీ సింబల్ చూపిస్తున్న సిబ్బంది

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం సబ్ సెంటర్లో శుక్రవారం వాజేడు వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి క్షయ వ్యాధి నిర్ధారణ గురించి వివరించి అనుమానితులకు పరీక్షలను చేశారు. క్షయ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయిన వారు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయొద్దని, తప్పని సరిగా మాస్క్ ధరించాలని సూచించారు. మందులు వాడడంతో వ్యాధి త్వరితగతిన తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, వెంకటరమణ, ఎల్టీ రజనీకాంత్, రవి, శేఖర్, చాయా దేవి ఉన్నారు.

నేటి నుంచి మద్యం దుకాణాలు బంద్

- 48గంటల పాటు మూసివేత

కాళేశ్వరం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు(శనివారం)నుంచి సోమవారం సాయంత్రం వరకు మద్యం దుకాణాలను 48 గంటల పాటు బంద్ చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11న శనివారం సాయంత్రం 5గంటలకు మూసివేసి 13న పోలింగ్ ముగిసిన తరువాత సాయంత్రం 6గంటలకు తెరువనున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, గొడవలు, ఘర్షణలు జరుగకుండా ముందస్తుగా ఎక్సైజ్, పోలీసుశాఖలు చర్యలు చేపట్టారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం



భూపాలపల్లి రూరల్: ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు



రేగొండ: మాట్లాడుతున్న కీర్తిరెడ్డి



రేగొండ: మాట్లాడుతున్న గోమాస శ్రీనివాస్

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి

రేగొండ: మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉంటుందని, పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్న ప్రధాని మోదీకి మరోసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అధ్యక్షతన విలేకరుల ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, దేశ రక్షణ కోసం నిధుల కేటాయింపుతో పాటు ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన ఘనత మోదీకే దక్కిందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగయాన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో ఎలా ఓట్లడుగుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపూరి రాజమౌళి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, కొత్తపల్లిగోరి మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, సరోత్తము రెడ్డి, తూర్పాటి మల్లేష్, రాకేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలన మోదీతోనే సాధ్యం

భూపాలపల్లి రూరల్: దేశంలో అవినీతి లేనిపాలన ప్రధాని మోదీతోనే సాధ్యమని, మోదీ పాలనలోనే దేశం సురక్షంగా ఉంటుందని బీజేపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెన్నంపల్లి పాపయ్య తెలిపారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెయిన్ రోడ్ వ్యాపార సముదాయాల్లో ప్రచారం నిర్వహించారు. జిల్లా మాజీ అధ్యక్షుడు కన్నం యుగేందర్‌తో కలిసి పాపయ్య మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో పది సంవత్సరాల పాలనకాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటే..

పలిమెల: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటేనని పెద్దపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని లెంకలగడ్డ, పలిమెల, సర్వాయిపేట, మోదేడు గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడినని, అనేక మందితో తనకు ప్రత్యేక పరిచయాలు ఉన్నాయని గుర్తుచేశారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకలు, కార్యకర్తలు ఉన్నారు.

హనుమాన్ భక్తుల మాలధారణ



హోమం చేస్తున్న గాయత్రి మాతాజీ

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామంలో హనుమాన్ భక్తులకు మాలధారణ వేస్తున్నట్లు విశాఖ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గాయంత్రి మాతాజీ తెలిపారు. శుక్రవారం గ్రామంలో హనుమాన్ సేవ సమితి అధ్యక్షుడు రావుల సాయిరెడ్డి ఆధ్వర్యంలో మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లోక కల్యాణం కోసం హనుమాన్ గాయత్రిమాత హోమం నిర్వహించారు. ఈ మేరకు గాయత్రి మాతాజీ, సాయిరెడ్డి స్వాములు సువృష్టి, సుఫల, ప్రశాంత జీవితముతో ప్రజలు జీవించాలని హోమంలో పూర్ణాఆహుతి పూజ కార్యక్రమం చేశారు. నేడు(శనివారం) కూడా దీక్ష మంత్రం, మాలధారణ ఉంటుందని అన్నారు.